నమస్తే తెలంగాణ
Telangana Today
నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 28 జనవరి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# ‘సీయూ’లో సీటు.. రేపటికి రూటు

**కేంద్రం ప్రారంభించిన సెంట్రల్ యూనివర్సిటీలు నాణ్యమైన విద్య, పరిశోధన, శిక్షణను అందించడంలో అగ్రభాగాన నిలుస్తున్నాయి. 2025-26 సంవత్సరానికి వివిధ పీజీ ప్రోగ్రామ్ ప్రవేశానికి దేశ వ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షను నిర్వహిస్తుంది. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందాలనుకునే వారు మంచి మార్కులు సాధించాలి. అప్పడే వారు అనుకున్న విశ్వవిద్యాలయంలో సీటు దొరికే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ వివరాలు మీ కోసం..**



- తెలుగువారికి ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఉర్దూ యూనివర్సిటీ, ఇప్పుతో పాటు ఏపీలో మూడు సెంట్రల్ యూనివర్సిటీలు అందుబాటులో ఉన్నాయి.
- తెలంగాణకు ఆనుకుని కర్ణాటకలో కలబురిగి (గుల్బర్గా) ప్రాంతంలో 2008లో ఏర్పాటు చేసిన సెంట్రల్ యూనివర్సిటీ కూడా తెలుగు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తెలంగాణలో ఉన్న వాతావరణమే ఇక్కడ ఉంటుంది. దగ్గరలో ఉండటం వల్ల ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించడం వల్ల కేంద్రీయ విశ్వవిద్యాలయం ట్యాగ్‌తో పాటు చక్కటి జ్ఞాన సముపార్జన పొందవచ్చు.
- తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, మెదక్ ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌కు చెందిన వారు కేవలం రెండు మూడు గంటల ప్రయాణంతో ఇక్కడికి చేరుకోవచ్చు.
- వరంగల్, ఖమ్మం జిల్లాల వారికి నేరుగా కలబురిగి (గుల్బర్గా)కి రైల్వే సదుపాయం అందుబాటులో ఉంది. ఇప్పటికే ఇక్కడ వందలాది మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

**ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రత్యేకతలు**

- సీయూకే యూజీ, పీజీతో పాటు పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను అందిస్తుంది.
- విద్యార్థులు సాధారణ కాలేజీల్లో చదివే దాని కంటే సెంట్రల్ యూనివర్సిటీల్లో యూజీ/పీజీ కోర్సులు చదివితే మంచి సబ్జెక్టుతో పాటు చక్కటి ప్లేస్‌మెంట్స్ లభిస్తాయి.
- కాస్మోపాలిటన్ సిటీ వాతావరణం అంటే దేశంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడం ద్వారా చక్కటి పీర్ గ్రూప్, రకరకాల భాషలు నేర్చుకునే అవకాశం లభిస్తుంది.
- అంతేకాకుండా ఇక్కడ సాధారణ కాలేజీల్లో వలే కాకుండా నాణ్యమైన విద్యను అందిస్తారు.
- నూతన విద్యావిధానం -2020 (NEP-2020)లో చాలా ముందంజలో ఉన్న విశ్వవిద్యాలయం ఇది.
- పరిశోధనలు చేయాలనుకునే వారికి ప్రపంచ స్థాయి ల్యాబ్ సౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. విభిన్నమైన కోర్సులను సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక అందిస్తుంది.
- ఉద్యోగ అవకాశాల సహకారాన్ని కూడా యూనివర్సిటీ కల్పిస్తుంది.
- పూర్తిస్థాయి ఫ్యాకల్టీతో పాటు చక్కటి వసతి సౌకర్యాలు, ల్యాబ్స్, లైబ్రరీ, క్రీడలు, పరిశోధనకు కావాల్సిన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.
- 654 ఎకరాల విశాల ప్రాంగణంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యం ఇంటిగ్రేటెడ్ టీచింగ్, లెర్నింగ్, రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్.
- సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక ముఖ్యంగా ఆర్ట్స్, హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ సైన్సెస్, ఇంజినీరింగ్ విభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టింది.

**యూనివర్సిటీ అందిస్తున్న ఆయా కోర్సుల వివరాలు...**

- యూజీ: బీఎస్సీ (ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్ అండ్ జియాలజీ), బీఎస్సీ/బీఏ (సైకాలజీ అండ్ ఇంగ్లిష్), బీఎస్సీ/బీఏ (జాగ్రఫీ అండ్ హిస్టరీ), బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్), బీఎస్‌డబ్ల్యూ/బీఏ (ఎకనామిక్స్/సోషల్ వర్క్), బీబీఏ, బీఈడీ.
- బీటెక్ (మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్), బీటెక్ (ఈసీఈ), బీటెక్ (ఈఈ)

**పీజీ కోర్సులు**

- ఎంఏ (కర్ణాటక, హిందీ, ఇంగ్లిష్, హిస్టరీ, లింగ్విస్టిక్స్, ఎకనామిక్స్), ఎంఎస్ డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంకాం, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంపీఏ, ఎంటెక్, ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, ఎల్.ఎల్.ఎం, ఎం.ఈడీ తదితరాలు ఉన్నాయి.

**పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్**

- సైకియాట్రిక్, సోషల్‌వర్క్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, హిందీ, లింగ్విస్టిక్స్, మేనేజ్‌మెంట్, ఈసీఈ, సీఎస్, కామర్స్, సైకాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ తదితరాలు ఉన్నాయి.
- ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్
- అప్లికేషన్లు పూర్తిగా ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది.
- దరఖాస్తులకు చివరితేదీ 2-2-2025
- పరీక్ష నిర్వహణ 13-3-2025 నుంచి 31-3-2025
- సిలబస్, సమయం, పరీక్ష కేంద్రాలు ఇతర వివరాల సమాచారం కోసం https://exams.nta.ac.in/CUET-PG/ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.



**సీయూకే విభిన్నమైన కోర్సులను అందిస్తుంది. ప్లేస్‌మెంట్స్ అసిస్టెన్స్‌కి ఇబ్బంది ఉండదు. నాణ్యమైన విద్యాబోధనతో పాటు అదనంగా వివిధ రకాల భాషా నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. ఆహ్లాదకర వాతావరణంలో చదువు కొనసాగించవచ్చు. పరిశోధనలు చేయాలనుకునేవారికి చక్కటి ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయి.**

**-భట్టు సత్యనారాయణ**
వీసీ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో...

**హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 16
- **వెబ్‌సైట్:** http://career.nirdpr.in

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** సైంటిస్ట్, హిందీ ఆఫీసర్, జూనియర్ సెక్రటేరియట్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 26, 23
- **వెబ్‌సైట్:** www.iiim.res.in

### దివ్యాంగజన్‌లో...

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజేబిలిటీ (దివ్యాంగజన్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్, క్లినికల్ అసిస్టెంట్, స్పెషల్ ఎడ్యుకేటర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.niepmd.nic.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

## పోటీ పరీక్షల ప్రత్యేకం
## కరెంట్ అఫైర్స్

### రాజ్యాంగ సవరణపై ‘సుప్రీం’ తీర్పు

- 1976లో అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగ పీఠికలో మార్పులు చేస్తూ తీసుకొచ్చిన 42వ రాజ్యాంగ సవరణపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది.
- పీఠికలో సామ్యవాద, లౌకిక, సమగ్రత అనే పదాలను చేర్చుతూ చేసిన సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.
- రాజ్యసభ సభ్యుడు సుబ్రమణ్యం స్వామి, న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం గత నవంబర్ 22తో వాదనలు ముగించి నవంబర్ 25న తీర్పు చెప్పింది.
- పార్లమెంటుకు రాజ్యాంగాన్ని రాజ్యాంగ ప్రవేశికను సవరించే అధికారం ఉందంటూ అధికరణ 368ను ప్రస్తావించింది.
- ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉన్న సమయంలో 1975, జూన్ 25 నుంచి 1977, మార్చి 21 వరకు అత్యవసర పరిస్థితి అమల్లో ఉండటం తెలిసిందే. ఆ సమయంలో రాజ్యాంగ పీఠికలోని సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర అనే పదాల స్థానంలో సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర అనే వాటిని చేరుస్తూ పార్లమెంట్ చట్టం చేసింది.
- ఈ కేసులో మొదటిసారి 2020లో బలరాంసింగ్ అనే వ్యక్తి విష్ణు శంకర్ జైన్ అనే న్యాయవాది ద్వారా పిటిషన్ వేశారు. ఇదే అంశంపై విస్తృత ధర్మాసనానికి బదలాయించాలంటూ దాఖలైన పిటిషన్‌ను గతంలో సుప్రీంకోర్టు కొట్టివేసింది.
- సామ్యవాదం అనే పదాన్ని దేశానికి వర్తింపజేసుకుంటే సంక్షేమ రాజ్యమనే అర్థం వస్తుందని వివరించింది.

**మహిళకు ఇచ్చే భరణంపై తీర్పు**

- విడాకుల అనంతరం మహిళకు ఇచ్చే భరణం విషయమై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవీణ్ కుమార్ జైన్, అంజు జైన్ దంపతుల విడాకుల కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న వి వర్లేలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ సందర్భంగా మహిళకు జీవన భృతిని నిర్ణయించడానికి ముందు ఎనిమిది అంశాలను రూపొందించింది.
- దేశవ్యాప్తంగా అన్ని కోర్టులు భరణం కోసం తమ ఆదేశాలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించింది.

**కోర్టు సూచించిన సూత్రాలు**

1. భార్యాభర్తల సామాజిక, ఆర్థిక స్థితిగతులు
2. భవిష్యత్తులో భార్యాపిల్లల ప్రాథమిక అవసరాలు
3. ఇరుపక్షాల అర్హత, ఉద్యోగం
4. ఆదాయ మార్గాలు, ఆస్తులు
5. అత్తవారింట్లో ఉంటూ భార్య జీవన ప్రమాణాలు
6. కుటుంబ పోషణ కోసం ఆమె ఉద్యోగాన్ని వదిలేసిందా?
7. ఉద్యోగం చేయని భార్యకు న్యాయ పోరాటానికి సహేతుకమైన మొత్తం
8. మెయింటెనెన్స్ అలవెన్స్‌తో పాటు భర్త ఆర్థిక స్థితి, అతని సంపాదన, ఇతర బాధ్యతలు

**విపత్తు నిర్వహణ బిల్లు-2024కు ఆమోదం**

- ప్రకృతి విపత్తుల సమయంలో రాష్ట్రాలకు ఎదురవుతున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లు - 2024కు గత డిసెంబర్ 12న లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- విపత్తు నిర్వహణ, ప్రతిస్పందన విభాగాల సన్నద్ధతను మెరుగుపరిచేలా కూడా 2005 చట్టానికి సవరణలు చేశారు.
- బిల్లుపై చర్చ సందర్భంగా విపత్తు సహాయక చర్యల్లో రాష్ట్రాల మధ్య వివక్ష చూపబోమని కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడించారు. అనంతరం సభ మూజువాణి ఓటుతో సవరణ బిల్లుకు ఆమోదం తెలియజేసింది. విపక్షాలు సూచించిన మార్పులను తిరస్కరించింది.

**బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లు-2024కు ఆమోదం**

- బ్యాంకు ఖాతా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇకపై నలుగురు వరకు నామినీలను ఎంపిక చేసుకోవచ్చు. ఇందుకు అనుమతిచ్చేలా బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లు-2024కు గత డిసెంబర్ 3న లోక్‌సభ ఆమోదం తెలిపింది.



- ప్రస్తుతం ఒక్కరినే నామినీగా ఎంపిక చేసుకునే వీలు బ్యాంకు ఖాతాదారులకు ఉంది.
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టగా మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది.
- ఈ బిల్లు ప్రకారం.. అన్‌క్లెయిమ్డ్ డివిడెండ్లు, షేర్లు, బాండ్లపై వడ్డీ, ఉపసంహరణ నిధులను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు బదిలీ చేయాలని నిర్ణయించారు.
- బ్యాంకు ఖాతాలకు నామినీల సంఖ్య పెంపుతో పాటు మరికొన్ని కీలక మార్పులు ఈ బిల్లులో ఉన్నాయి.
- సహకార బ్యాంకుల డైరెక్టర్ల (ఛైర్మన్, పూర్తి కాల డైరెక్టర్లు మినహా) పదవీ కాలాన్ని 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నారు.
- ఈ బిల్లు అమల్లోకి వస్తే రాష్ట్ర సహకారం బ్యాంకు బోర్డులో కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్, సభ్యుడిగా ఉండేందుకు అనుమతి లభిస్తుంది.
- చట్టబద్ధ ఆడిటర్ల పారితోషికం నిర్ణయంలో బ్యాంకులకు మరింత స్వేచ్ఛ ఇవ్వనున్నారు.
- నియంత్రణ నిబంధనల పాటింపుపై బ్యాంకులు నివేదిక సమర్పించే రోజులను రెండో, నాలుగో శుక్రవారం నుంచి ప్రతినెలా 15న, నెలలో చివరి రోజుకు మార్చనున్నారు.
- డైరెక్టర్‌షిప్స్‌కు సంబంధించి సబ్‌స్టాన్షియల్ ఇంట్రస్ట్ పరిమితిని ప్రస్తుత రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచుతారు. రూ.5 లక్షల పరిమితిని 6 దశాబ్దాల కిందట నిర్ణయించడం గమనార్హం.

**అటకామా ట్రెంచ్‌లో చీకటి జీవి గుర్తింపు**

- దక్షిణ అమెరికా ఖండంలోని పెరూ, చిలీ దేశాల సముద్ర తీరంలో ఒక జీవిని గుర్తించారు. తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో భాగమైన ‘అటకామా ట్రెంచ్’ అట్టడుగున ఈ ప్రాణి నివసిస్తున్నట్లు కనిపెట్టారు.
- యాంఫీపాడ్ పాడ్ వర్గానికి చెందిన ఈ జీవికి ‘డుల్సిబెల్లా కమాంచక’ అని పేరు పెట్టారు.
- కమాంచక అంటే స్థానిక భాషలో ‘చీకటి’ అని అర్థం. ఈ చీకటి జీవి మాంసాహారి. ఇతర జీవులే దీని ఆహారం.
- ఇవి ఇక్కడ పెద్దగా కనిపించకపోవడంతో అంతరించిపోతున్న జీవుల జాబితాలో చేర్చారు.
- అటకామా ట్రెంచ్ అనేది భూమిపై అత్యంత లోతైన సముద్ర ప్రాంతం. ఇక్కడ సముద్రం లోతు 6,000 మీటర్ల నుంచి 11,000 మీటర్ల వరకు ఉంటుంది.
- ఎన్నో విశిష్టమైన జీవులకు అటకామా ట్రెంచ్ నెలవుగా మారింది. అరుదైన యాంఫీపాడ్స్, స్నెయిల్ ఫిష్, మడ్ డ్రాగన్స్ ఇక్కడ కనిపిస్తాయి.

**షైన్ ఇండియా సౌజన్యంతో...**

# ‘దేశ భక్తుల్లో యువరాజు’ అని గాంధీ ఎవరిని అన్నారు?



## గ్రూప్స్ ప్రత్యేకం
## జనరల్ స్టడీస్

**జనవరి 24 తరువాయి**

**40. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే సాధనాలు?**
1) పంచాయతీరాజ్ సంస్థలు
2) సహకార సంస్థలు
3) వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు
4) గ్రామీణ బ్యాంకులు

**41. పర్యావరణ విషయంలో ‘డర్టీ డజన్’ అని దేన్ని అంటారు?**
1) అత్యంత హానికరమైన గ్రీన్‌హౌస్ గ్యాసెస్
2) 12 ఓజోన్ క్షీణత పదార్థాలు
3) 12 నిరంతర సేంద్రీయ కాలుష్యాలు
4) సముద్రాలను కాలుష్యపరిచే 12 దేశాలు

**42. ధర్మసభ గురించి సరైనది?**
1) దీన్ని 1829లో రమాకాంత్ దాబే స్థాపించారు
2) ఇది ‘సతీ’ని ప్రోత్సహించింది
3) బ్రహ్మసమాజానికి వ్యతిరేకంగా స్థాపించారు
4) పైవన్నీ

**43. వ్యక్తులు, పత్రికలను జతపర్చండి?**
1. రాజా రామ్మోహన్ రాయ్ — ఎ. సంవాద కౌముది
2. దేవేంద్రనాథ్ ఠాగూర్ — బి. తత్వబోధిని
3. కేశవ చంద్ర సేన్ — సి. ఇండియన్ మిర్రర్
4. వివేకానంద — డి. ఉద్బవ
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**44. స్వామి వివేకానంద గురించి ప్రముఖ వ్యక్తుల వ్యాఖ్యల్లో సరైనది?**
ఎ. ఆధునిక భారత నిర్మాత- సుభాష్ చంద్రబోస్
బి. సృష్టికే మేధావి- రవీంద్రనాథ్ ఠాగూర్
సి. ఆధ్యాత్మికతను నెలకొల్పిన గురువు- రాజగోపాలచారి
డి. మేధావులకే మేధావి- నెహ్రూ
1) ఎ, బి, డి
2) ఎ, బి, సి
3) బి, సి, డి
4) ఎ, సి, డి

**45. శ్రీకృష్ణదేవరాయలు పోర్చుగీసు గవర్నర్ అల్బుకర్క్‌తో ఏ సంవత్సరంలో సంధి చేసుకున్నారు?**
1) 1509
2) 1510
3) 1511
4) 1512

**46. ప్లాసీ యుద్ధం గురించి సరైన వాక్యం?**
1) 1757, జూన్ 23న జరిగింది
2) ఇది భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి పునాదులు వేసిన యుద్ధం
3) ఈ యుద్ధంలో సిరాజుద్దౌలా ఓడి మరణించాడు
4) పైవన్నీ

**47. సిక్కుమత గురువుల గురించి అసత్య వాక్యం?**
1) సిక్కు మత గురువు గురునానక్ పాకిస్థాన్‌లో జన్మించాడు
2) గురు అర్జున్ సింగ్ ఔరంగజేబ్ ద్వారా హత్యకు గురయ్యాడు
3) గురు తేజ్ బహదూర్ ఔరంగజేబ్ ద్వారా హత్యకు గురయ్యాడు
4) సిక్కుల 10వ గురువు గురు గోవింద్ సింగ్

**48. హైదరాలీ ఎన్నో మైసూర్ యుద్ధంలో మరణించాడు?**
1) మొదటి
2) రెండో
3) మూడో
4) నాలుగో

**49. అంబేద్కర్ జీవిత విశేషాలకు సంబంధించి సత్యమేది?**
1) ఇతను 1901లో అస్పృశ్యతను ఎదుర్కొన్నాడు
2) 1927లో ఎస్సీ, ఎస్టీల దేవాలయాల ప్రవేశం కోసం కృషి చేశాడు
3) 1932లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించాడు
4) జీవితం మొదటి నుంచి చివరి వరకు హిందూ మతాన్ని అనుసరించాడు

**50. కింది నినాదాల్లో సరికానిది?**
1) ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు- నారాయణ గురు
2) దేహమే దేవాలయం- బసవన్న
3) గుడులెందుకు బడులే కట్టండి- నారాయణ గురు
4) ఆనకట్టలే ఆధునిక దేవాలయాలు- గాంధీ

**51. 1989లో ఈవీ రామస్వామి నాయకర్ ప్రారంభించిన ఉద్యమం?**
1) ఆత్మగౌరవ ఉద్యమం
2) భక్తి ఉద్యమం
3) సూఫీ ఉద్యమం
4) కుల ఉద్యమం

**52. గిరిజనులు, నివసించే ప్రాంతాలను జతపర్చండి?**
1. ఖాసీ — ఎ. మేఘాలయ
2. సంతాలులు — బి. జార్ఖండ్
3. ముండా — సి. చోటానాగపూర్
4. గోండులు — డి. ఆదిలాబాద్
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**53. 1806 నెల్లూరు తిరుగుబాటు గురించి సరైన వాక్యం?**
1) 1806, జూలై 10న జరిగింది
2) దీనిలో పాల్గొన్నది 69 రెజిమెంట్‌కు చెందిన సైనికులు
3) దీన్ని అణచివేసినది రోలో గెలాక్సీ
4) పైవన్నీ

**54. 1857 సిపాయిల తిరుగుబాటు స్టేట్‌మెంట్లలో సరికానిది?**
1) సిపాయిల తిరుగుబాటు- సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) ముస్లింల తిరుగుబాటు- రాబర్ట్స్
3) అనాగరిక ప్రజలు నాగరికులకు వ్యతిరేకంగా చేసిన తిరుగుబాటులు- రీస్
4) అన్ని వర్గాల తిరుగుబాటులు- లార్డ్ కానింగ్

**55. నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టిన మొదటి సంస్థానం ఏది?**
1) అయోధ్య
2) బరోడా
3) సతారా
4) ట్రావెన్‌కోర్

**56. దాదాభాయ్ నౌరోజీ గురించి సరైనది?**
1) ఇతడిని భారతదేశ కురువృద్ధుడు అని పిలుస్తారు
2) 1866లో ఈస్టిండియా అసోసియేషన్‌ను స్థాపించాడు
3) ఇతడు 3 సార్లు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షత వహించాడు
4) పైవన్నీ

**57. జాతీయోద్యమ నాయకులు, బిరుదులను జతపర్చండి?**
1. మకుటం లేని బొంబాయి రాజు — ఎ. ఫిరోజ్ షా మెహతా
2. పంజాబ్ కేసరి — బి. లాలా లజపతిరాయ్
3. బెంగాల్ డాల్టన్ — సి. బిపిన్ చంద్రపాల్
4. డ్రెయిన్ సిద్ధాంత కర్త — డి. దాదాభాయ్ నౌరోజీ
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**58. అల్ హిలాల్, బిల్ హిలాల్, అల్ బలాగ్ అనే పత్రికలు ఎవరివి?**
1) ఫిరోజ్ షా మెహతా
2) మౌలానా అబుల్ ఆజాద్
3) మహ్మద్ అలీ జిన్నా
4) ఫకృద్దీన్ అలీ

**59. వందేమాతర ఉద్యమ కాలంలో ఆంధ్రాలో జరగని సంఘటన?**
1) కాకినాడ సంఘటన
2) కోటప్ప కొండ సంఘటన
3) తెనాలి బాంబు కేసు
4) పుల్లరి సత్యాగ్రహం

**60. సుభాష్ చంద్రబోస్ గురించి సరైనది?**
1) ఇతడిని దేశ్ నాయక్ అని పిలిచే వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్
2) గాంధీ సుభాష్ చంద్రబోస్‌ను దేశ భక్తుల్లో యువరాజు అని అన్నాడు
3) ఈయన రాసిన పుస్తకం ‘ఇండియన్ స్ట్రగుల్’
4) పైవన్నీ

**61. గాంధీ తొలి జీవితం గురించి సరైన వాక్యం?**
1) గాంధీని బారిస్టర్ చదవమని సూచించింది- మావ్‌జీ దవే
2) గాంధీతో మూడు వాగ్దానాలను చేయించింది- బేచార్‌జీ స్వామి
3) గాంధీకి ఇంగ్లండ్‌లో వసతిని కల్పించింది- ప్రాణ్‌జీవన్ మెహతా
4) పైవన్నీ

**62. జాతీయోద్యమ కాలం నాటి సంఘటనలను వరుసగా రాయండి?**
ఎ. హోంరూల్ ఉద్యమం
బి. ఖేడా ఉద్యమం
సి. జలియన్ వాలాబాగ్ సంఘటన
డి. ఖిలాఫత్ ఉద్యమం
1) ఎ, బి, సి, డి
2) ఎ, బి, డి, సి
3) సి, డి, బి, ఎ
4) సి, డి, ఎ, బి

**63. సహాయ నిరాకరణోద్యమంలోని సంఘటనలు సరైనవి?**
1) బందరుకు చెందిన పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకాన్ని రూపొందించి గాంధీకి అందజేశాడు
2) గాంధీజీ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించినది అయ్యదేవర కాళేశ్వరరావు
3) యామిని పూర్ణ తిలకం అనే వేశ్య తన యావదాస్తిని గాంధీజీకి విరాళంగా ఇచ్చింది
4) పైవన్నీ

**64. కింది వాటిని జతపర్చండి?**
1. చీరాల-పేరాల ఉద్యమం — ఎ. దుగ్గిరాల గోపాల కృష్ణయ్య
2. పల్నాడు సత్యాగ్రహం — బి. కన్నెగంటి హనుమంతరావు
3. పెదనందిపాడు ఉద్యమం — సి. పర్వతనేని వీరయ్య చౌదరి
4. ఎకా ఉద్యమం — డి. మదారి పార్సి
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**65. భారతదేశ స్థలాకృతి చిత్రాలను తయారు చేసేవారు?**
1) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
2) ఆర్నియాలజిస్ట్ సర్వే ఆఫ్ ఇండియా
3) సర్వే ఆఫ్ ఇండియా
4) జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా

**66. గ్రాండ్ చానల్ ఎక్కడ ఉంది?**
1) అండమాన్-ఇండోనేషియా మధ్య
2) నికోబార్-ఇండోనేషియా మధ్య
3) అండమాన్-సుమత్రా దీవి మధ్య
4) నికోబార్-మయన్మార్ మధ్య

**67. ఎవరెస్ట్ పర్వతం నెలకొని ఉన్నది?**
1) మధ్య హిమాలయాల్లో
2) బాహ్య హిమాలయాల్లో
3) కేంద్ర హిమాలయాల్లో
4) చిన్న హిమాలయాల్లో

**68. కింది వాటిని జతపర్చండి?**
1. ఉత్తరప్రదేశ్ — ఎ. గుడ్డి జల్లులు
2. అసోం — బి. తేయాకు జల్లులు
3. కర్ణాటక — సి. చెర్రీ బ్లాసమ్స్
4. ఆంధ్రప్రదేశ్ — డి. ఏరువాక
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**69. అటవీ పరిశోధన కేంద్రాలకు సంబంధించి సరికానిది?**
1) ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్- డెహ్రాడూన్
2) ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ- డెహ్రాడూన్
3) ఫారెస్ట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్- సిమ్లా
4) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్- భోపాల్

**70. కింది వాటిలో సరికానిది?**
1) రూసా గడ్డి- సుగంధ ద్రవ్యాల తయారీ
2) కేన్- కుర్చీలు, బుట్టల తయారీ
3) విల్లోస్- దువ్వెనల తయారీ
4) సాల్- రైల్వే స్లీపర్ల తయారీ

**71. జిప్సం వంటి ఖనిజాన్ని ఉపయోగిస్తే ఏ నేలలో వరి, గోధుమ లాంటి పంటలను పండించవచ్చు?**
1) ఎర్ర నేలలు
2) అటవీ నేలలు
3) ఎడారి నేలలు
4) క్షార నేలలు

**72. కింది వాటిని జతపర్చండి?**
1. తుంగభద్ర — ఎ. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
2. ఆల్మట్టి — బి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3. బాబ్లీ — సి. మహారాష్ట్ర, తెలంగాణ
4. పాలార్ — డి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 40-1, | 41-3, | 42-4, | 43-1, |
| 44-1, | 45-2, | 46-4, | 47-2, |
| 48-2, | 49-4, | 50-4, | 51-1, |
| 52-2, | 53-4, | 54-4, | 55-2, |
| 56-4, | 57-1, | 58-2, | 59-4, |
| 60-4, | 61-4, | 62-1, | 63-4, |
| 64-1, | 65-3, | 66-3, | 67-2, |
| 68-2, | 69-3, | 70-3, | 71-4, |
| 72-2 | | | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్